9th - HAPPY - ANNIVERSARY

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 | సంచిక : 345 | పేజీలు : 4+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | గురువారం 22 ఆగస్టు 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda



## ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూ సేకరణ ప్రారంభించండి



- రెండు పార్ట్‌ల్లో పురోగతిపై రోజువారీ సమీక్ష చేయాలి
- భవిష్యత్ అవసరాలకు తగినట్లు దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో మార్పులకు సూచన
- భూ సేకరణలో పారదర్శకంగా వ్యవహరించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) పురోగతిపై కలెక్టర్లు ఏం చేస్తున్నారు.. పనుల పురోగతి ఏమిటనే దానిపై రోజువారీ సమీక్ష చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. భూ సేకరణ, ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ సమాచారం తనకు అందజేయాలన్నారు. ఆర్ఆర్ఆర్ పురోగతిపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో

వివరాలు 2లో..



# జన్వాడపై 'హైడ్రా'మా

### హైకోర్టుకు వెళ్లిన బీఆర్ఎస్ లీడర్లు
### కూల్చివేతలు ఆపాలంటూ పిటిషన్
### విచారణకు స్వీకరించిన న్యాయస్థానం
### తమ పరిధిలోకి రాదంటున్న రంగనాథ్
### 111 జీవో, నార్సింగ్ మున్సిపాలిటీ లిమిట్స్ అని క్లారిటీ

**హైదరాబాద్ పెన్ పవర్:** జన్వాడ ఫాంహౌస్ పై హైడ్రామా నెలకొంది. ప్రస్తుతం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ ఫాంహౌస్ లో నివాసం ఉంటున్నారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం జన్వాడలో ఈ ఫాంహౌస్ ను 2014లో నిర్మించారని, 2019లో తాను యూ అండ్ డీ సంస్థ నుంచి కొనుగోలు చేశానని, ఎలాంటి అక్రమాలు జరగలేదని, హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయాలని చూస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నాయకుడు ప్రదీప్ రెడ్డి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ లక్ష్మణ్ బెంచ్ ఈ పిటిషన్ ను విచారణకు స్వీకరించింది. చెరువునకు 30 మీటర్ల దూరంలో నిర్మాణం చేపట్టామని, ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించలేదని పేర్కొన్నారు. హైడ్రా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఫాంహౌస్ కు కూల్చివేతలు చేపడుతోందని, తమ ఫాంహౌస్ కు రక్షణ కల్పించాలని కోరారు.

**హైడ్రా దూకుడు**

చెరువులు, నాలాల్లో కబ్జాలపై కొరడా ఝుళిపిస్తున్న హైడ్రా ఇప్పటి వరకు గండిపేట చెరువు పరిధిలో 40 అక్రమ కట్టడాలను కూల్చివేసింది. మొయినాబాద్ లో ఏడు, చందానగర్ పరిధిలో మూడు అక్రమ కట్టడాలని కూల్చివేసింది. దీంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. చాలా మంది తాము నిబంధనలు అతిక్రమించామా..? అని ఒక సారి క్రాస్ చెక్ చేసుకుంటున్నారు. మరికొందరు కావాల్సిన అనుమతి పత్రాలు వెతుక్కుని రెడీగా పెట్టుకుంటున్నారు. ఏది ఏమైనా హైడ్రా కొరడా ఝుళిపిస్తుండటంతో అక్రమార్కుల వెన్నులో వణుకు మొదలైంది.

**మా పరిధిలోకే రాదు: రంగనాథ్**

జన్వాడపై దాఖలైన పిటిషన్ తమ పరిధిలోకి రాదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెబుతున్నారు జన్వాడ ఫాంహౌస్ నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో ఉందని అన్నారు. అది 111 జీవో పరిధిలోకి వస్తుందని, దానికి హైడ్రాకు సంబంధం లేదని అన్నారు. ఇప్పటి వరకు జ న్వాడ ఫాంహౌస్ కు తమ అధికారులు వెళ్లలేదని, ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని స్పష్టం చేశారు. హైడ్రా చేపడుతున్న వరుస కూల్చివేతలకు భయపడే హైకోర్టును ఆశ్రయించినట్టుగా భావిస్తున్నామని చెప్పారు.

## ఈ-కామర్స్ బూమ్ వల్ల ప్రమాదమే

**కేంద్ర మంత్రి పీయూష్ గోయల్**



**హైదరాబాద్ పెన్ పవర్:** వేగంగా విస్తరిస్తున్న ఈ కామర్స్ పై ఆందోళన వ్యక్తం చేశారు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్. గర్వపడాల్సినదానికంటే ఆందోళన కలిగించే అంశంగానే చూడాలన్నా రు. ఇది ఉపాధి, వినియోగదారుల సంక్షేమం పై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. బుధవా రం ఆగస్టు 21,2024న జరిగిన ఓ కార్యక్రమంలో గోయల్ పెరుగుతున్న ఈ కామర్స్ రంగం నుంచి ఉత్పన్నమయ్యే సామాజిక అడ్డంకులను ఎత్తిచూపారు. పదేళ్ల తర్వాత ఈ కామర్స్ వృద్ధిలో మా మార్కెట్ సగాన్ని

వివరాలు 2లో..

## రైతుల కళ్లలో ఆనందం నింపింది కాంగ్రెస్ ప్రభుత్వం



**హైదరాబాద్ పెన్ పవర్:** పెద్దపల్లి ఎంపీ సెగ్మెంట్లో మంత్రి శ్రీధర్ బాబుతో ఎంపీ వంశీకృష్ణ పర్యటించారు. ఇద్దరు నేతలు కలిసి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మరోవైపు చెన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పర్యటించారు. చెన్నూరు టౌన్ లోని పలు కాలనీల్లో స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి జిల్లా మంథని ప్రభుత్వ హాస్పిటల్లో డయాలసిస్ సెంటర్ను ప్రారంభించారు మంత్రి శ్రీధర్ బాబు. ఆతర్వాత

వివరాలు 2లో..

## నాకు ఫామ్ హౌస్ లేదు.. అది నా ఫ్రెండ్‌ది

**నా ఫ్రెండ్ ఫామ్ హౌస్ అక్రమమైతే దగ్గరుండి కూల్చివేయిస్తా: కేటీఆర్**



- జన్వాడ ఫామ్ హౌస్ కూల్చివేస్తారనే వార్తలపై ప్రశ్నించిన మీడియా
- తనకు ఎలాంటి ఫామ్ హౌస్ లేదన్న కేటీఆర్
- స్నేహితుడి ఫామ్ హౌస్‌లో లీజుకు ఉంటున్నట్లు వెల్లడి
- కాంగ్రెస్ నేతల అక్రమ నిర్మాణాలను కూడా కూల్చివేయాలన్న కేటీఆర్

**హైదరాబాద్ పెన్ పవర్:** తన మిత్రుడి ఫామ్ హౌస్ ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉండి ఉంటే తాను దగ్గరుండి మరీ కూల్చివేయిస్తానని, కాంగ్రెస్ నేతల అక్రమ నిర్మాణాలను కూడా కూల్చివేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ చేశారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో ఏర్పాటు

వివరాలు 2లో..

## పంచాయతీ ఎన్నికలు... ఓటరు జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల




- సెప్టెంబర్ 6న వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ
- జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13 వరకు అభ్యంతరాల స్వీకరణ
- సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితా ప్రచురణ

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో పంచాయతీ ఎన్నికలకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఓటరు జాబితా తయారీకి రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం షెడ్యూల్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 6న ఆయా గ్రామపంచాయతీలలో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటరు జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాపై సెప్టెంబర్ 7వ తేదీ నుంచి 13 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. సెప్టెంబర్ 9, 10 తేదీలలో

వివరాలు 2లో..

## నేను చట్టాన్ని ఉల్లంఘించలే



**హైదరాబాద్ పెన్ పవర్:** జీవో నెంబర్ 111 ఉల్లంఘిస్తున్నామని తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తానేప్పుడు చట్టానికి లోబడి పనిచేస్తానని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి స్పష్టంచేశారు. రూల్స్‌ప్రకా రమే ఫామ్‌హౌజ్‌నిర్మాణం చేపట్టామని.. ఈ విషయంలో కేటీఆర్ పై పరువునష్టం దావావేస్తానని తెలిపారు. బీఆర్ఎస్?నేతల అసత్య ఆరోపణలను సహించేది అన్నారు. చెన్నూరులోని తన క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివేక్?మాట్లాడారు.

వివరాలు 2లో..

## కేటీఆర్‌కు ఆ జోన్‌లో భూములు ఉన్నాయి

- ఫామ్ హౌస్‌ను లీజుకు తీసుకొని కేటీఆర్ కొత్త చరిత్రకు తెరలేపారని ఎద్దేవా
- జన్వాడ ఫామ్ హౌస్‌ను కేటీఆరే నిర్మించుకున్నారని ఆరోపణ
- సీఎం నుంచి కార్పొరేటర్ వరకు భూములు ఆక్రమించుకున్నారన్న ఎమ్మెల్సీ



**హైదరాబాద్ పెన్ పవర్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫాంహౌస్ ను లీజుకు తీసుకొని కొత్త చరిత్రకు తెరలేపారని

వివరాలు 2లో..

## తెలంగాణలో వచ్చే ఐదు రోజులు ఈ జిల్లాల్లో వానే వాన..



**హైదరాబాద్ పెన్ పవర్:** జార?ండ్ పరిసర ప్రాంతాలలో ఆవర్తనం కొనసాగు తుంది. ఆవర్తనం కారణంగా తెలంగాణకు వాతావరణ శాఖ వర్ష సూచన చేసింది. రాబోయే ఐదు రోజుల పాటు తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలకు అవకాశం ఉందని తెలిపింది. ఈరోజు(21-.08.2024) రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలలో భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

వివరాలు 2లో..

## మాస్ పార్టీగా బీజేపీ ఎదుగుతోంది..

**మిగతా పార్టీలకు బీజేపీకి చాలా తేడా**



**హైదరాబాద్ పెన్ పవర్:** మాస్ పార్టీగా బీజేపీ ఎదుగుతుందన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. పోలింగ్ బూత్ నుంచి జాతీయ స్థాయి వరకు సభ్యత్వ నమోదు బీజేపీ మాత్రమే చేస్తుందన్నారు. సికింద్రాబాద్ లో పార్టీ వర్క్ షాప్ కు హాజరైన నేతలను ఉద్దేశించి మాట్లాడారు కిషన్ రెడ్డి. మిగతా కుటుంబ పార్టీలకు బీజేపీకి చాలా తేడా ఉందన్నారు . మిగతా పార్టీలు అవినీతికి పాల్పడుతూ కుటుంబం కోసం

వివరాలు 2లో..

## మూడేండ్ల చిన్నారిపై లైంగికదాడి

**నిందితుడిపై కేసు.. రిమాండ్‌కు తరలింపు**



**హైదరాబాద్ పెన్ పవర్:** సిద్దిపేటలో మూడేండ్ల చిన్నారిపై లైంగికదాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానిక మైత్రివనం కాలనీలోని అపార్టుమెంట్ లో నేపాల్ కు చెందిన ఓ కుటుంబం వాచ్ మెన్ గా పని చేస్తోంది. మూడేళ్ల బాలిక తాత, నాన్నమ్మతో కలిసి ఉంటోంది. కాగా.. యూపీకి చెందిన అజయ్ అనే యువకుడు ఈనెల 19న అపార్ట్ మెంట్ కింద ఆడుకుంటున్న చిన్నారిని థర్డ్ ఫ్లోర్ కు తీసుకెళ్లి ఆమెపై లైంగికదాడిచేశాడు. గమనించిన తోటి కార్మికులు అతన్ని పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. బాలికను సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి ట్రీట్మెంట్ అందించారు.

వివరాలు 2లో..

# సంపాదకీయం

## చట్టాలు మారితేనే... న్యాయం

గతంలో నిర్భయ హత్యాచారం కేసు, మొన్నటికి మొన్న నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడి కేసు నుండి ఇపుడు హాస్పిటల్లో ఏకంగా ఒక ట్రెయినీ డాక్టర్‌పై ఘోర హత్యాచారం.. వరుసగా ఈ దారుణ ఘటనలు వింటుంటే ఒళ్ళు జలదరిస్తోంది. 2012 నుంచి అత్యాచారం కేసులు పెరుగుతున్నాయే గానీ, వాటి సంఖ్య తగ్గడంలేదు. ఈ అత్యాచారాలకు ముగింపు ఎప్పుడో .. ఎవరూ చెప్పలేకపోతున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు మాత్రం ర్యాలీలు తీయడం, కొవ్వొత్తులు వెలిగించడం. అవి అరిపోయాక ఆ సంఘటన మరిచిపోవడం అలవాటు అయిపొయింది అందరికీ. కానీ రేపటి రోజు ఆ చిన్నారి స్థానంలో గానీ, నిర్భయ స్థానంలో గానీ మన పిల్లల్ని చూసే పరిస్థితి రాకూడదంటే సమాజంలో ఎటువంటి మార్పులు తీసుకు రావాలి అని ఆలోచించే సమయం ఇది.!అసలు లైంగికదాడి, హత్యాచారం వంటి దారుణ ఘటనలు జరగడానికి కారణాలు ఏంటో తెలుసుకుని వాటికి పరిష్కారం తెలుసుకుంటే సమాజంలో మార్పులు చూడవచ్చు. ఈ మధ్య కాలంలో టీవీల్లో, సినిమాల్లో ప్రకటనల్లో ఎక్కడ చూసినా, విన్నా ఒక మాటే చెపుతున్నారు. అమ్మాయిలకి ఎలాంటి బట్టలు వేసుకోవాలో చెప్పేకన్న మీ అబ్బాయిలకు చదువుతో పాటు సంస్కారం నేర్పండి అంటున్నారు. దాంతోపాటు మహిళలపై, చిన్న పిల్లలపై లైంగిక దాడులను అరికట్టాలంటే కఠినమైన చట్టాలు, విద్య విధానంలో మార్పు తేవాలి. కుటుంబ విలువలు నేర్పాలి. మన దేశంలో పేదరికం, అక్షరాస్యత పూర్తిగా నిర్మూలించడం అసాధ్యం. చదువుకున్న వాడికైతే సంస్కారం నేర్పగలము కానీ చదువుకున్నప్పటికీ మనసులో తప్పుడు ఆలోచనలు పెట్టుకున్న వాడికి, నాగరికత, సమాజం పట్ల బాధ్యత, భయం లేని వారికి ఎవరు నేర్పుతారు?సమాజాన్ని బాగుపరచటంలో మీ వంతు సహాయం లేకపోయినా పర్వాలేదు కానీ సమాజంలో జరుగుతున్న సంఘటనలకు మీరు కారణం కాకూడదు. మన సమాజంలో చిన్నతనం నుంచి రకరకాల కారణంగా కుటుంబ విలువలు, మాట్లాడే పద్ధతి తెలియకుండా, మంచీ చెడూ తెలియకుండా పెరిగిన ఎంతో మంది ఈ సమాజంలో మన మధ్యలో తిరుగుతున్నారు. చదువుకున్నా కూడా చిన్నప్పటి నుంచి వాళ్లకు జరిగిన చేదు అనుభవాల వల్ల కొందరిలో మానసికోన్మాదపు వ్యక్తిత్వం వస్తుంది. అలాంటి వాళ్లకు చదువుతో పని లేదు. అమ్మాయిలు ఎదుటి వారిలో కోరికలను ప్రేరేపించే దుస్తులు వేసుకుంటేనే అత్యాచారాలు జరుగుతాయని గ్యారంటీ ఎక్కడుంది? కోల్‌కతా మెడికల్ కాలేజీలో ఆ ట్రెయినీ డాక్టర్ ఎలాంటి రెచ్చగొట్టే దుస్తులు వేసుకుందని ముష్కరులు అంత దారుణ కృత్యానికి ఒడిగట్టారు మూడేళ్ల పసిపాపలు, 70 ఏళ్ల ముదుసలులు ఎవరిని రెచ్చగొడుతున్నారని వారిమీద పడుతున్నట్లో మరి.ప్రస్తుతం వున్న విద్యా వ్యవస్థలో మార్పు రావాలి. మనోవిజ్ఞానం అనే అంశాన్ని ఒక సబ్జెక్టుగా గుర్తించాలి. చిన్నప్పటి నుండే ప్రతీ స్టూడెంట్ మానసిక పరిస్థితిని గుర్తించడం, వారిలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు చేయాలి. ఒక హత్య కానీ, లైంగిక దాడి కానీ చేసిన వ్యక్తిని మెంటల్ హాస్పిటల్‌లో వుంచి కేస్ స్టడీ చేసి, తన మానసిక పరిస్థితికి కారణాలు కనుక్కొని ఆపై అతగాడికి జాప్యం లేకుండా కఠిన శిక్ష విధించాలి. అయితే కఠిన చట్టాలు విధించినంత మాత్రాన తప్పు చేయరనీ, లైంగిక దాడులు ఆగిపోతాయని అనుకోలేం. ఈ ఘటనపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారు తీరును సుప్రీం ధర్మాసనం తీవ్రంగా ఖండించింది. మెడికల్ ప్రిన్సిల్ తీరుపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. నేరాన్ని ఉదయాన్నే గుర్తించినట్లు తెలిసినా.. ప్రిన్సిపల్ ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని కోర్టు వ్యాఖ్యానించింది.ప్రిన్సిపల్ ప్రవర్తనపై అనుమాలు ఉన్నా.. అతడిని వెంటనే మరో కాలేజీకి ఎలా నియమించారని సీజేఐ జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ప్రశ్నించింది. ఇక ఎఫ్ఐఆర్ నమోదు కూడా ఆలస్యమైంది. మృతదేహాన్ని అంత్యక్రియలకు అప్పగించిన మూడు గంటల తర్వాత రాత్రి 11.45 గంటలకు ఎందుకు నమోదు చేయాల్సి వచ్చింది? ఆసుపత్రి అధికారులు, కోల్‌కతా పోలీసులు అప్పటిదాకా ఏం చేస్తున్నారు అంటూ ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది.ఇక పలు మీడియా సంస్థల తీరుపై కూడా కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధితురాలి ఫొటో, పేరును ఎలా ప్రచురిస్తారంటూ ప్రశ్నించింది. అలాగే వ్యవస్థలో ఉన్న కొన్ని లోపలపై కూడా ధర్మాసం పలు కీలక ప్రశ్నలను సంధించింది. మహిళలు ఉద్యోగాలకు వెళ్లే పరిస్థితి లేకపోతే.. పనిచేసే ప్రదేశంలో భద్రత లేకపోతే వారికి మనం సమానత్వాన్ని నిరాకరిస్తున్నట్లేనని కోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుత రోజుల్లో చాలా మంది యంగ్ డాక్టర్లు 36 గంటలు ఏకధాటిగా పనిచేస్తున్నారు. వారికి పని ప్రదేశంలో భద్రత కల్పించడం కోసం ఓ జాతీయ ప్రొటోకాల్‌ను రూపొందించడం అత్యవసరమని కోర్టు వెల్లడించింది. ఇందుకోసం వెంటే ఓ జాతీయ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో హైదరాబాద్‌కు చెందిన ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నేషనల్ గ్యాస్ట్రాలజీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, సర్జన్ వైస్ అడ్మిరల్ ఆరే సరిన్ తదితరులు సభ్యులుగా ఉంటారని ధర్మాసనం తెలిపింది. రెండు వారాల్లోపు మధ్యంతర నివేదిక సమర్పించాలని నేషనల్ టాస్క్‌ఫోర్స్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. మరోవైపు డాక్టర్ల విధుల బహిష్కరణతో చాలా మంది రోగులు ఇబ్బందిపడుతున్నారని, తక్షణమే తమ నిరసనలు విరమించాలని డాక్టర్లకు సుప్రీంకోర్టు విజ్ఞప్తి చేసింది. అనంతరం ఈ విచారణను సుప్రీంకోర్టు గురువారానికి వాయిదా వేసింది.దుబాయ్, అమెరికా లాంటి దేశాల్లో తప్పు చేయటానికి భయపడతారు కాబట్టి అక్కడ నేరాలు ఏవీ జరగవని చెప్పగలమా?మన దేశంలో మార్పు రావాలి అంటే చట్టాలు మారాలి, విద్యా వ్యవస్థ మారాలి. అందరికీ ఉచిత విద్య, అందరికీ క్రీడల్లో ఉచితంగా శిక్షణ ఇప్పిస్తే ఆరోగ్యమైన మనోవికాసంతో మన దేశం గర్వపడేలా ఒలింపిక్స్ లో గెలవగలుగుతారు. లేదా తప్పు దారుల్లో వెళ్లి ఇలాంటి హత్యాచారాలు చేస్తూనే వుంటారు. ఇలాంటి కేసు స్టడీలని మనోవిజ్ఞాన సబ్జెక్టులో చేర్చి ఒక ఉదాహరణగా చూపించాలి. ఎన్ని గవర్నమెంటులు మారినా ఇలాంటి మార్పులు చేయకపోతే, ఆ నేతలు సిగ్గుపడాల్సి ఉంది. ఇదంతా జరిగే వరకు అమ్మాయిలు కాస్త జాగ్రత్త. నలుగురితో కలిసి నడుద్దాం, ఒంటరి ప్రయాణాలు, ఒంటరిగా స్నికౌట్‌లు (లాంగ్ డ్రైవ్, నైట్ డ్రైవ్) చేసి తల్లితండ్రులకు కడుపు కోత మిగల్చకండి.

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు

# నాకు ఫామ్ హౌస్ లేదు.. అది నా ఫ్రెండ్‌ది

- మొదటి పేజీ తరువాయి

చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.

**నాకు ఎలాంటి ఫామ్ హౌస్ లేదు... కేటీఆర్**

ఈ సందర్భంగా, జన్వాడ ఫామ్ హౌస్‌ను హైడ్రా కూల్చివేస్తుందనే వార్తలపై మీడియా ప్రశ్నించింది. దీనిపై స్పందించిన కేటీఆర్, తనకు ఎలాంటి ఫామ్ హౌస్ లేదన్నారు. తన మిత్రుడికి ఓ ఫామ్ హౌస్ ఉంటే తాను ఏడెనిమిదేళ్లు లీజుకు తీసుకున్నానన్నారు. ఆ ఫామ్ హౌస్ కనుక ఎఫ్‌టీఎల్ లేదా బఫర్ జోన్‌లో ఉండి ఉంటే కనుక తాను స్వయంగా వెళ్లి తన మిత్రుడితో మాట్లాడి... దగ్గర ఉండి మరీ కూలగొట్టించి వస్తానన్నారు. తప్పు ఉంటే కూలగొట్టడాన్ని తాను స్వాగతిస్తానన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వానికి తాను ఓ సూచన చేస్తున్నానని... ఫామ్ హౌస్ కూల్చివేసిన తర్వాత అక్కడి నుంచి నేరుగా వచ్చి మంత్రులు, కాంగ్రెస్ నేతలు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో కట్టిన నిర్మాణాలను కూడా కూల్చివేయాలని సవాల్ చేశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కేవీపీ రామచంద్రరావు, పట్నం మహేందర్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, మధు యాష్కీల నిర్మాణాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి నిర్మాణం కూడా ఎక్కడ ఉందో చూపిస్తామన్నారు.

తాను స్నేహితుడి ఫామ్ హౌస్‌లో ఉంటున్నానని, అది ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంటే కూల్చేయవచ్చునని... తాను చెబితే తన స్నేహితుడికి కోపం వచ్చినా పర్వాలేదన్నారు. కానీ మంత్రి పొంగులేటి స్థలం నుంచి కూల్చివేతలను తిరిగి ప్రారంభించాలన్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటానంటే తనకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. వీ6 వివేక్ ఫామ్ హౌస్, గెస్ట్ హౌస్ నీళ్లలోనే ఉందని, దానిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు.

**రుణమాఫీ పచ్చి బూటకం, మోసమని అందరికీ అర్థమైంది**

రుణమాఫీ పచ్చి బూటకం, మోసమని అందరికీ అర్థమైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రవ్వంత రుణమాఫీ చేసి కొండంత డప్పు కొట్టుకున్నారని విమర్శించారు. తమకు రుణమాఫీ కాలేదని లక్షలాదిమంది రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రుణమాఫీపై గ్రామాలు రణరంగంగా మారాయని మీడియాలో వార్తలు వస్తున్నాయన్నారు. రుణమాఫీ కోసం ఆందోళన చేస్తుంటే రైతులపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రుణమాఫీ జరగలేదని మంత్రులే చెబుతున్నారని, అందుకు సాంకేతిక కారణాలు చూపిస్తున్నారన్నారు. సీఎం, వ్యవసాయ మంత్రి రుణమాఫీ అయిందని చెబుతుంటే మంత్రులు మరోలా మాట్లాడుతున్నారన్నారు. రుణమాఫీ విషయంలో మంత్రులకే సమన్వయం లేదన్నారు. రుణమాఫీపై ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని నిరసిస్తూ రేపు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.సీఎం రేవంత్ రెడ్డి నిన్న తెలంగాణ తల్లిని ఉద్దేశించి బజారు భాష మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ వ్యాఖ్యలను నిరసిస్తూ... ఆ మూరు?డిని (రేవంత్) క్షమించాలని తెలంగాణ తల్లికి పాలాభిషేకం చేయాలని బీఆర్ఎస్ కేడర్‌కు పిలుపునిచ్చారు. పూర్తిస్థాయి రుణమాఫీ ఎప్పుడు చేస్తారో ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో రైతు ఆత్మహత్యలు తగ్గాయన్నారు. అందుకు రైతుల్లో కేసీఆర్ భరోసా నింపడమే కారణమన్నారు.

# కేటీఆర్‌కు ఆ జోన్‌లో భూములు ఉన్నాయి

- మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ ఎద్దేవా చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... చెరువులకు నీళ్ళు అందించే ఫిరంగి నాళా క్యాచ్‌మెంట్ ఏరియాను మూసేసి జన్వాడ ఫామ్ హౌస్ కట్టారని ఆరోపించారు. ఈ ఫామ్ హౌస్ ను ఎందుకు కూల్చకూడదో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు. మనం సాధారణంగా ఇళ్లు, విల్లాలను అద్దెకు తీసుకుంటామని, కేటీఆర్ మాత్రం ఫామ్ హౌస్ ను తీసుకున్నారని వ్యంగ్యంగా అన్నారు. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో నిబంధనలకు విరుద్ధంగా జన్వాడ ఫామ్ హౌస్ కట్టుకున్నారని ఆరోపించారు. ఈ కట్టడంపై సీఎం రేవంత్ రెడ్డి ఆనాడే ప్రశ్నించారని, అందుకే ఆయనను అరెస్ట్ చేసి 14 రోజులు జైల్లో ఉంచారన్నారు. ఆ ఫామ్ హౌస్ తనది కాదని కేటీఆర్ ఆ రోజు చెప్పారని, ఈ రోజు కూడా అదే చెబుతున్నారన్నారు. కానీ పోలీస్ శాఖ మాత్రం అది కేటీఆర్‌దేనని రిపోర్ట్ ఇచ్చినట్లు తెలిపారు. ఎఫ్‌టీఎల్ జోన్‌లో కేటీఆర్‌కు చెందిన చాలా భూములు ఉన్నాయని, వాటికి సంబంధించిన పత్రాలను మీడియాకు ఇస్తామన్నారు. దాదాపు లక్ష చదరపు అడుగుల స్థలంలో ఫామ్ హౌస్ నిర్మాణం జరిగిందన్నారు. హైడ్రాను ఏర్పాటు చేస్తూ సీఎం తీసుకున్న నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తున్నారన్నారు. ఆక్రమణలను బయటకు తీసుకువచ్చి చర్యలు తీసుకుంటున్న తరుణంలో కేటీఆర్ మీడియా ముందుకు వచ్చి ఎఫ్‌టీఎల్ పరిధిలో లేదా జీవో 111 పరిధిలో తనకు, తన కుటుంబ సభ్యులకు భూములు లేవని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

చాలా సర్వే నెంబర్లలో కేటీఆర్‌కు సంబంధించిన భూములు ఉన్నాయన్నారు. కల్వకుంట్ల శైలిమ పేరుపై ఎఫ్‌టీఎల్ జోన్‌లో భూములు ఉన్నాయని చెబుతూ మీడియా ముందు చదివి వినిపించారు. పదేళ్లు

అధికారంలో ఉండి ప్రభుత్వ భూములను యథేచ్ఛగా ఆక్రమించుకున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో సీఎం నుంచి కార్పొరేటర్ వరకు భూములను ఆక్రమించుకున్నారన్నారు. నిజాం కాలం నుంచి ప్రభుత్వ అవసరాల కోసం ఉంచుకున్న కొన్ని లక్షల ఎకరాల భూముల మీద కన్నేశారని... ఉద్యమం పేరుతో ముఖ్యమంత్రి అయ్యారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతల భూఆక్రమణలకు సంబంధించి లిఖితపూర్వకంగా వివరాలు బయటపెడుతున్నట్లు చెప్పారు.

# ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం భూ సేకరణ ప్రారంభించండి

- మొదటి పేజీ తరువాయి

భూ సేకరణ, పనులకు సంబంధించిన వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు.భూ సేకరణ వేగం పెరగాలని, ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలోని కలెక్టర్లు ఈ రహదారి విషయంలో రోజు వారీగా ఏం చేశారు.. ఏం పురోగతి సాధించారు, దక్షిణ భాగంలో భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం, ఇతర అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి రోజు సాయంత్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందజేయాలన్నారు. భూ సేకరణలోనూ పారదర్శకంగా వ్యవహరించాలన్నారు.

సీఎస్‌తో పాటు మౌలిక వసతులు, ప్రాజెక్టుల సలహాదారు శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్ అండ్ బీ ఉన్నతాధికారులతో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని అందులో అప్‌డేట్ చేయాలని సూచించారు. ఒక సమీక్ష సమావేశానికి, మరో సమీక్ష సమావేశానికి మధ్య కాలంలో పురోగతి తప్పనిసరిగా చూపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం సంగారెడ్డి–, ఆమన్‌గల్, –షాద్ నగర్, –చౌటుప్పల్ (189.20 కి.మీ.) మార్గానికి సంబంధించి భూ సేకరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉత్తర భాగంలో ఇప్పటికే భూ సేకరణ చాలా వరకు పూర్తయినందున, దక్షిణ భాగంలోనూ ప్రారంభించాలన్నారు. ఈ రోడ్డు విషయంలో ఏవైనా సాంకేతిక, ఇతర సమస్యలుంటే కేంద్ర ప్రభుత్వంతో చర్చించాలని, అదే సమయంలో పనుల విషయంలో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆర్ఆర్ఆర్ మొత్తం మ్యాప్‌ను గూగుల్ మ్యాప్?లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. దక్షిణ భాగం ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పుచేర్పులను ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్ అవసరాలే ప్రాతిపదికగా అలైన్‌మెంట్ ఉండాలని, ఈ విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి అన్నారు. తాను సూచించిన మార్పులకు సంబంధించి క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్ర నివేదికను త్వరగా అందజేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీకి సంబంధించి రేడియల్ రోడ్ల నిర్మాణంపైనా సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు. రహదారుల నిర్మాణానికి ముందే ఎక్కడెక్కడ అవి ప్రధాన రోడ్లకు అనుసంధానం కావాలి... సిగ్నల్, ఇతర సమస్యలు లేకుండా సాఫీగా ప్రయాణం సాగేందుకు వీలుగా నిర్మాణాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

రేడియల్ రోడ్లు, ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్?ల అనుసంధానానికి అనువుగా ఉండాలని, ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు కానున్న వివిధ రకాల పరిశ్రమలు, సంస్థలకు ఉపయోగకరంగా ఉండేలా చూడాలని ముఖ్యమంత్రి

సూచించారు. సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి వి.శేషాద్రి, ముఖ్యమంత్రి ఓఎస్డీ షానవాజ్ ఖాసీం, ఆర్ అండ్ బీ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన పాల్గొన్నారు.

# తెలంగాణలో వచ్చే ఐదు రోజులు ఈ జిల్లాల్లో వానే వాన..

- మొదటి పేజీ తరువాయి

ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. గాలి వేగం గంటకు 30– నుంచి 40 కి. మీల ఉండొచ్చని వాతావరణ శాఖ పేర్కొంది. ఇక.. హైదరాబాద్ నగరంలో కూడా ఇవాళ ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శేరిలింగంపల్లి, చందానగర్, కూకట్?పల్లి ప్రాంతాల్లో మరికొన్ని గంటల్లో వర్షం పడే ఛాన్స్ ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

# నేను చట్టాన్ని ఉల్లంఘించలే

- మొదటి పేజీ తరువాయి

హైడ్రా చట్టం ప్రకారం నా ఫాంహౌజ్ లేదని.. చర్యలు తీసుకోవాలని తప్పుడు ప్రచారం చేశారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్న. కేటీఆర్?ప్రోత్సాహంతోనే నాపై తప్పుడు ప్రచారం చేస్తుండ్రు. ఎఫ్ టీఎల్ ద్వారా 30 మీటర్ల తర్వాత ఏదైనా కట్టుకోవచ్చని చట్టం ఉంది.. రూల్స్?మేం ఉల్లంఘించలేదు. కేటీఆర్ కు నేను ఛాలెంజ్ చేస్తున్న. నీకు దమ్ముంటే నిరూపించు.. లేకపోతే డిఫమేషన్?కేసు వేస్త 'అని స్ట్రాంగ్‌వార్నింగ్‌ఇచ్చారు.

**అధికారం పోయిందని ఫ్రస్టేషన్**

'రాష్ట్రంలో కేసీఆర్, బీఆర్ఎస్ నిరంకుశపాలనకు వ్యతిరేకంగా చాలా పోరాటాలు చేశాను. మా మీడియా సంస్థకు యాడ్స్?ఇవ్వనప్పటికీ వారి అవినీతిపై కొట్లాడం. దుబ్బాక ఉప ఎన్నికల సమ యంలో నా ఆఫీస్ నుంచి రూ.కోటి పట్టుకున్నామని నన్ను బదన్నాం చేశారు. తర్వాత నా ఫోన్ ట్యాంపింగ్ చేశారు. తెలంగాణలో ఏ నాయకుడు ఎదగవద్దని, అందరి గొంతులు

కోయాలని కుట్రలు చేశారు. బీజేపీ%–% బీఆర్ఎస్ కుమ్మక్కై నాపై అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈడీతో రెయిడ్స్? చేయించారు. ప్పటి వరకు నాపై చేసిన ఆరోపణల్లో ఒకటి కూడా నిరూపించలేదు. నేను తప్పు చేస్తే కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదు. కేటీఆర్ అధికారం పోయిన తర్వాత ఇష్టారీతిన ప్రవర్తిస్తున్నాడు. పదేండ్లు ప్రజలను ఇబ్బంది పెట్టామనే సోయిలేకుండా వ్యవహరిస్తున్నాడు. ఫ్రస్టేషన్ లో తప్పుడు వార్తలు సృష్టిస్తున్నాడు' అని వివేక్?మండిపడ్డారు.

## మూడేండ్ల చిన్నారిపై లైంగికదాడి

- మొదటి పేజీ తరువాయి

అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ నిలోఫర్ హాస్పిటల్ కు తరలించారు. బాధితురాలి తాత ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీసులు నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించారు.

# పంచాయతీ ఎన్నికలు... ఓటరు జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల

- మొదటి పేజీ తరువాయి

రాజకీయ పార్టీల నుంచి సూచనలు, సలహాలను స్వీకరిస్తారు. సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితాను ప్రచురిస్తారు. ఈ నెల 29న ఓటరు జాబితా తయారీపై జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు.

## రైతుల కళ్లలో ఆనందం నింపింది

# కాంగ్రెస్ ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి

పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణతో కలిసి వైద్య అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష, అధికారులు పాల్గొన్నారు. 3 విడతల్లో రైతు రుణమాఫీ చేశామని... టెక్నికల్ ఇష్యూస్ తో రుణమాఫీ కాని వారికి కూడా తప్పకుండా మాఫీ చేస్తామని తెలిపారు మంత్రి శ్రీధర్ బాబు. రుణమాఫీ చేసి రైతుల్లో ఆనందం నింపింది కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు ఎంపీ వంశీకృష్ణ. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు నేతలు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పెద్దపల్లి ప్రాంతం వెనుకబడి పోయిందన్నారు. తాము మంథనిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలిపారు.

పదేళ్ల %దీ=ూ% పాలనలో చెన్నూరు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు %మీూూ% వెంకటస్వామి. చెన్నూరు టౌన్ లో తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి 30 కోట్లతో పనులు మొదలు పెడతామన్నారు. ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి అభివృద్ధి కొనసాగిస్తామని చెప్పారు ఎమ్మెల్యే. చెన్నూరు టౌన్ లో పర్యటించిన వివేక్... పలు కాలనీల్లో స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా శ్రీనగర్, కొత్తగూడెం, %మీూూ% కాలనీ, బైపాస్ రోడ్డు లో బైక్ పై పర్యటించి సమస్యలపై ఆరా తీశారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.

హైదరాబాద్ లో ఫాం హౌస్ నిబంధనలకు విరుద్ధంగా కట్టారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఖండించారు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. 30 మీటర దూరంలో రూల్స్ పాటించే ఫాంహౌస్ కట్టామన్న వివేక్..బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదని హెచ్చరిచారు. చెన్నూరు %మీూూ% క్యాంప్ ఆఫీస్ లో మీడియాతో మాట్లాడిన వివేక్ వెంకటస్వామి.. చట్టానికి లోబడే పనులు జరిగాయాన్నారు.చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి%ఽ% షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి. అర్హులైన 80 మంది మహిళా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఓవైపు పెద్దపల్లి జిల్లా మంథనిలో మంత్రి శ్రీధర్ బాబుతో ఎంపీ వంశీకృష్ణ..మరోవైపు చెన్నూరు టౌన్ లో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకొని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# మాస్ పార్టీగా బీజేపీ ఎదుగుతోంది..

- మొదటి పేజీ తరువాయి

పని చేసే పార్టీలన్నారు. ప్రజల కోసం సమాజం కోసం పని చేసే పార్టీ బీజేపీ అని అన్నారు. సిద్ధాంతాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటూ బీజేపీ పని చేస్తుందన్నారు. ఒక నియమావళి ప్రకారం బీజేపీ పని చేస్తుందని చెప్పారు. దేశ వ్యాప్తంగా పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు కిషన్ రెడ్డి. ప్రపంచంలో అత్యధిక సభ్యత్వ కలిగిన పార్టీ బీజేపీ మాత్రమేనన్నారు. పార్లమెంట్ ఎన్నికలో మంచి ఫలితాలను సాధించామన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ మొదటి , రెండో స్థానంలో ఉన్న చోట్ల పోలింగ్ బూత్ లను పటిష్ఠం చేయాలన్నారు. దేశంలో బీజేపీకి మంచి వాతావరణం ఉందన్నారు. జవహర్ లాల్ నెహ్రూ మాత్రమే మూడో సారి ప్రధాని అయ్యారు. మూడో సారి ప్రధాని అయిన వ్యక్తి నరేంద్ర మోడీనేనన్నారు కిషన్ రెడ్డి.

# అన్న క్యాంటీన్లకు భారీగా విరాళాలు...

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విజయవాడ, ఆగస్టు 21:** పేదలకు ఆకలి తీర్చాలన్న మంచి ఉద్దేశంతో ఏపీలో మళ్లీ అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించింది కూటమి ప్రభుత్వం. ఆగస్టు 15న గుడివాడలో సీఎం చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. అక్కడే పేదలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కూడా పాల్గొన్నారు. మరుసటి రోజు... రాష్ట్ర వ్యాప్తంగా మరో వంద అన్న క్యాంటీన్లను ప్రారంభించారు. మొత్తం 200 అన్న క్యాంటీన్లను ప్రారంభించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. తొలివిడతలో వంద వరకు అందుబాటులోకి తీసుకొచ్చారు. మిగిలినవి... త్వరలోనే ప్రారంభిస్తామన్నారు సీఎం చంద్రబాబు. అన్న క్యాంటీన్లలో ఒక మనిషికి ఒక రోజు భోజనం ఖర్చు 96 రూపాయలు అవుతుందని ప్రభుత్వం తెలిపింది. దీన్ని కేవలం 15 రూపాలయకే పేదలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తోంది. మిగిలిన డబ్బును ప్రభుత్వమే భరిస్తోంది. అందుకోసమే... దాతలు ముందుకు రావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పేదలకు తక్కువ ఖర్చుకే భోజనం అందించే ఈ మంచి పనులో భాగస్వాములు కావాలని... అన్న క్యాంటీన్లకు విరాళాలు అందించాలని కోరారు. చంద్రబాబు పిలుపుతో.... ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు కూడా తన స్థాయికి తగ్గట్టు విరాళాలు అందజేస్తున్నారు. మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు కోటి రూపాయలు విరాళం ఇచ్చారు. చెక్‌ను... మంత్రి నారా లోకేష్‌కు స్వయంగా అందజేశారు. గోకరాజు గంగరాజు చేయూతకు, ఉదారతకు ధన్యవాదాలు తెలిపారు లోకేష్. మెరుగైన ఆంధ్రప్రదేశ్‌కు బాటలు వేసేందుకు కలిసి వస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు.టీడీపీ నేత శిష్టా లోహిత్ అన్న క్యాంటీన్లకు కోటి రూపాయల విరాళం ఇచ్చారు. లోహిత్ కూడా కోటి రూపాయల చెక్‌ను నారా లోకేష్‌కు అందించారు. ఇప్పటికే చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కూడా కోటి రూపాయల విరాళం అందజేశారు. గుంటూరు మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు తన వంతుగా 25వేల రూపాయల విరాళం అందించారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ ప్రతి శుక్రవారం మధ్యాహ్నం తన నియోజకవర్గంలోని రెండు అన్న క్యాంటీన్లలో భోజనం ఖర్చు భరిస్తానంటూ ముందుకొచ్చారు.



ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు తన జీతం నుంచి 30వేల రూపయాలను అన్న క్యాంటీన్లకు విరాళంగా ఇస్తున్నట్టు ప్రకటించారు.అన్న క్యాంటీన్లకు

విరాళాలు అందజేసి మెరుగైన ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు అందరూ సహకరించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. అన్న క్యాంటీన్ ట్రస్టుకు విరాళాలు కోరుతూ... ప్రత్యేకంగా బ్యాంకు ఖాతాను ప్రారంభించారు. ఎస్బీఐ అకౌంట్ నెంబర్ 37818165097, ఎఈఎఅ కోడ్: S'mW0020541కు అందించాలన్నారు. వెబ్‌సైట్ ద్వారా కూడా విరాళాలు అందించవచ్చని చెప్పారు. అయితే... అన్న క్యాంటీన్ల విరాళాల కోసం ఒకే బ్యాంకు ఖాతా ఉండాలని ప్రభుత్వం భావించింది. విరాళాలు ఇవ్వదలచిన వారు.. ాఃఎ బ్యాంక్ అకౌంట్‌కు తోచినంత ఆర్థిక సాయం చేయొచ్చు. ప్రభుత్వానికి నేరుగా విరాళాలు అందించలేని వారు... ఆన్‌లైన్ ద్వారా... చెక్కుల రూపంలో జమ చేయొచ్చని చెప్పారు. ఇక.. ప్రజాప్రతినిధులు అన్న క్యాంటీన్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. పేదలకు సక్రమంగా, నాణ్యమైన భోజనం అందుతుందా లేదా అని ఆరా తీస్తున్నారు. గుంటూరు జిల్లా పట్టాభిపురంలోని బస్టాండ్ దగ్గర ఉన్న అన్న క్యాంటీన్‌ను కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సందర్శించారు. పేదలకు స్వయంగా భోజనం వడ్డించారు. ఆ తర్వాత... పేదలతో కలిసి భో?జనం చేశారు. 20 రూపాయలకు కాఫీ, టీ కూడా రాని ఈ పరిస్థితుల్లో.. పేదలకు 5 రూపాయలకే మంచి భోజనం పెట్టడం మామూలు విషయం కాదన్నారు పెమ్మసాని. నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని పేదలకు అందిస్తున్నందుకు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారాయన.

# అట్టుడుకుతున్న మహారాష్ట్ర

**న్యూస్ డెస్క్ పెన్‌పవర్, ఆగస్టు 21:** కోల్ కతాలో ట్రైనీ డాక్టర్ పై హత్యాచార ఘటన మరువక ముందే మహారాష్ట్రలో నాలుగేళ్ల చిన్నారులపై లైంగిక దాడి ఘటన సంచలనంగా మారింది. మహారాష్ట్ర లోని థానే జిల్లా బద్లాపూర్ పట్టణంలోని ఓ ప్రముఖ పాఠశాలలో ఇద్దరు నాలుగేళ్ల చిన్నారులపై స్వీపర్ లైంగికదాడి ఘటన సంచలనం సృష్టించింది. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు మిన్నంటాయి. పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్ చిన్నారులపై అఘాయిత్యం చేశాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. ఇటీవల పిల్లలు తీవ్ర నొప్పితో బాధపడుతుండగా, తల్లిదండ్రులు దవాఖానకు తీసుకెళ్లారు. దీంతో అసలు విషయం బయటకు వచ్చింది. దీంతో తల్లిదండ్రులు, బంధువులు పాఠశాలకు చేరుకొని యాజమాన్యాన్ని నిలదీశారు. వారు తమకేమి తెలువదని బుకాయించారు. ఇక విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు రంగంలోకి దిగాయి. ఆందోళనలు చేపట్టారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు స్వీపర్ ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు దారితీసింది. పాఠశాల యాజమాన్యం కేవలం క్షమాపణలు చెప్పి, తమ బాధ్యత కాదన్నట్లు ప్రవర్తించడంపై నిరసన కారులు మండిపడ్డారు. ప్రస్తుతం నిరసనకారుల ఆందోళనలతో బద్లాపూర్ అట్టుడుకుతున్నది. ఆందోళనకారులు రోడ్లపైకి వచ్చి బైఠాయించారు. పాఠశాలపై విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘా నేతలు దాడికి దిగారు. ఇక బద్లాపూర్ రైల్వే స్టేషన్ పట్టాలపై ఆందోళనకారులు బైఠాయించారు. దీంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. స్థానిక రైళ్లు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రస్తుతం 5 వరకు రైళ్లు స్టేషన్ లోనే వేచిచూస్తున్నాయి. మరికొన్నింటిని దారి మళ్లించారు. ఇక పట్టణంలో పరిస్థితిని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. స్వయంగా సీఎం ఏక్ నాథ్ షిండే ఈ ఘటన పై ఆరా తీశారు. పోలీస్ , ఇతర శాఖల అధికారుల ద్వారా వివరాలు తెప్పించుకున్నారు. బద్లాపూర్ లో ఉన్న ఉన్నతాధికారులతో మంత్రులు పలుమార్లు మాట్లాడారు. అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 12, 13 తేదీల్లో ఈ ఘటన జరిగినట్లుగా తెలుస్తున్నది. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తున్నదని ఆందోళనకారులు మండిపడుతున్నారు. ఒక్కసారిగా స్థానిక ప్రజలు ఆగ్రహానికి లోనై, పాఠశాలపై దాడికి యత్నించారు. యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అన్ని వర్గాల పిలుపు మేరకు బద్లాపూర్ లో మంగళవారం బంద్ పాటించారు. పెద్ద సంఖ్యలో వ్యాపారులు, రాజకీయ నాయకులు ఇందులో పాల్గొన్నారు.కోల్ కతా వైద్యురాలి ఘటన మరువక ముందే దేశవ్యాప్తంగా ఈ ఘటన పెను సంచలనమైంది. ఆందోళనకారులు పెద్ద ఎత్తున రోడ్లపై కి చేరారు. థానే రోడ్లు, రైల్వే స్టేషన్ జన దిగ్బంధంలో ఉండిపోయింది. పెద్ద ఎత్తున పోలీస్ బలగాలను బద్లాపూర్ వ్యాప్తంగా మోహరించారు. అదనపు బలగాలను రప్పించారు. నిరసనకారులు హింసాత్మక ఘటనలకు పాల్పడకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఇక బద్లాపూర్



ఘటనపై సీఎం ఏక్ నాథ్ షిండే స్పందించారు వెంటనే విచారణకు సిట్ ను ఏర్పాటు చేశారు. దోషులను కఠినంగా శిక్షిస్తామని ప్రకటించారు. పాఠశాల ఘటనపై సిట్ ను ఏర్పాటు చేస్తూ డిప్యూటీ సీఎం ఫడ్నవీస్ ఆదేశాలు జారీ చేశారు. ఐజీ ర్యాంక్ సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ ఆర్తి సింగ్ సారథ్యంలోని బృందం వెంటనే రంగంలోకి దిగింది. బద్లాపూర్ కు చేరుకుంది. కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టు ముందు ఉంచాలని థానే పోలీస్ కమిషనర్ ను ఆదేశించారు. దోషులకు త్వరగా శిక్ష పడేలా చూడాలని ఆదేశించారు.

## బంద్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రతిష్టమైన భద్రత ఏర్పాట్లు.

ప్రతి ప్రధాన సెంటర్ లలో పహారా కాస్తున్న పోలీసులు



**తిరుపతి, పెన్‌పవర్ ఆగస్టు 21:** భారత్ బంద్ నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమై పటిష్ఠమైన బద్రతా ఏర్పాట్లను చేపట్టింది. సబడివిజినల్ అధికారుల పర్యవేక్షనలో బందోబస్తు కొనసాగుతుంది. ఏక్కడ కూడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు లేకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. బుధవారం ఉదయం నుండే పోలీసులు బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రధాన సెంటర్ లలో పికెట్స్ లను ఏర్పాటు చేసుకొని ప్రజా దినచర్యలో ఆటంకం కలగకుండా పహారా కాస్తున్నారు. ఎమర్జెన్సీ సర్వీస్ వాహనాలకు ఎలాంటి ఆటంకాలు కలవకుండా ఏర్పాట్లు చేశారు. ఎద్దైనా అత్యవసర పన్తితి వచ్చినప్పుడు పోలీస్ డైల్ 100 కి సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు..

## రోజుకో మలుపు తిరుగుతున్న అగ్రిగోల్డ్ వ్యవహారం

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విజయవాడ, ఆగస్టు 21:** అగ్రిగోల్డ్ భూముల కబ్జా వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. తొలుత మాజీ మంత్రి జోగి రమేష్ కొడుకు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ఈ వ్యవహారంలో జోగి ఫ్యామిలీ ఇన్వాల్వ్ అయినట్టు తెలుస్తోంది. భూముల వ్యవహారంలో ఫోర్జరీ కోణం ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. రేపో మాపో జోగి రమేష్ ఫ్యామిలీపై ఫోర్జరీ కేసు నమోదు చేసేందుకు సిద్ధమవుతోంది సీఐడీ.జోగి రమేష్‌కి తాను స్థలం అమ్మలేదని సీఐడీకి వాంగ్మూలం ఇచ్చారు సంబంధిత వ్యక్తి పోలవరపు మురళీమోహన్. డాక్యుమెంట్లు, ఆధార్ కార్డు తనవి కావని అంటున్నారాయన. వాస్తవానికి సర్వేనెంబరు 88లో 4 ఎకరాలు వెంటకచలమారెడ్డి పేరుపై ఉంది. అందులో ఓ ఎకరం పోలవరపు మురళీమోహన్, మరొకటి అద్దెపల్లి కిరణ్ కుమార్‌కు.. రెండు ఎకరాలు రామిశెట్టి రాంబాబుకు 2001లో విక్రయించారుపోలవరపు మురళీమోహన్ తన ఎకరం స్థలాన్ని ప్లాటులుగా విభజించి 2003, 2004లో 11 మందికి విక్రయించాడు. పోలవరపు మురళీమోహన్.. జోగి వెంకటేశ్వరరావు, జోగి రాజీవ్‌లకు ల్యాండ్ విక్రయించిన ట్టు రెండేళ్ల కిందట రిజిస్ట్రేషన్లు అయ్యాయి.దర్యాప్తు అధికారులు పోలవరపు మురళీమోహన్‌ను నిందితుడిగా చేర్చారు. అధికారుల విచారణలో




అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. జోగి కుటుంబానికి తాను భూములు అమ్మలేదని, ఆ డాక్యుమెంట్లు తనవి కావని వెల్లడించాడు. అంతేకాదు ఆధార్ కార్డు నెంబరు తన కాదని వివరణ ఇచ్చాడు. సర్వే చేసే సమయంలో సంబంధిత భూమి సరిహద్దుల్లో ఉన్న యజమానులకు నోటీసులు ఇవ్వాలి. కానీ ఇవ్వకుండా ఫోర్జరీ చేసినట్టు తెలుస్తోంది. వీటిపై కూడా ఏసీబీ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఈ లెక్కన జోగి ఫ్యామిలీ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటోంది. ఈ యవ్వారంలో తీగ లాగితే డొంక అంతా కదులుతోంది.

## జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దు.. సీబీఐ పిటిషన్

- మొదటి పేజి తరువాయి

అనుమతి నివ్వవద్దని కోర్టును కోరింది. జగన్ తరపు న్యాయవాదులు కూడా తమ వాదనలు వినిపించారు. అనంతరం కోర్టు తన నిర్ణయాన్ని ఈ నెల 27కు వాయిదా వేసింది. విదేశీ పర్యటనకు అనుమతినివ్వాలని కోరుతూ జగన్, వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి వేర్వేరుగా నాంపల్లి సీబీఐ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై నిన్న విచారణ జరిగింది. యూకేలో చదువుతున్న కుమార్తె వద్దకు వెళ్లేందుకు జగన్ అనుమతి కోరగా.. యూకే, స్వీడన్, యూఎస్ వెళ్లేందుకు అనుమతినివ్వాలని విజయసాయి కోరారు.
అక్రమాస్తుల కేసులో జగన్, విజయసాయిరెడ్డి ఏ1, ఏ2 నిందితులుగా ఉన్నారు. నిన్న వాదనల అనంతరం విచారణను నేటికి వాయిదా వేసింది. నేడు జరిగిన విచారణ అనంతరం జగన్ పిటిషన్ పై నిర్ణయాన్ని కోర్టు ఈ నెల 27కు వాయిదా వేసింది.

## ఎవరిని ఉంచాలి... ఎవరిని సాగనంపాలి

- మొదటి పేజి తరువాయి

వారితో సంప్రదింపులు చేసి అనుకున్నస్థానాలను పొందేందుకు ఎవరికి వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు. జీరో సర్వీసు నుంచి బదిలీకి అవకాశం కల్పించడంతో ఇదే అదనుగా గత పాలనలో ఇబ్బందులకి గురైన అధికారులు, సిబ్బంది ఇప్పుడులైమ్ లైట్ లోకి వచ్చేందుకు పావులు కదుపుతున్నారు. ఎమ్మెల్యేలుగా ఎన్నికైన నాయకులు ఇప్పటికే వారి టార్గెట్ మేరకు మండల స్థాయి అధికారులను మార్చేసారు. సిఫార్సు లేఖలు ఇచ్చి కోరుకున్న కొందరిని ఎస్ డిపిఓలు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సిఐలు, ఎస్.ఐలుగా వారి ప్రాంతాలకి బదిలీ చేపించుకుంటారు. ఇప్పుడు సాధారణ ఉద్యోగుల బదిలీల వంతురానే వచ్చింది. ప్రజలతో సంబంధాలు ఉన్న శాఖలలోనే బదిలీలు జరుగుతుండడంతో ప్రజా ప్రతినిధులు వీటిలో కూడా తమ మార్క్ ఉండేలా కసరత్తులు చేస్తున్నారు. ఇదే అదనుగా అనుకూలమైన స్థానాలలో చేరితే రానున్న ఐదేళ్ళు కొనసాగిపోవచ్చని కొందరు ఉద్యోగులు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వేర్వేరు శాఖల నుంచి జిల్లా అధికారులుగా డిప్యుటేషన్ లతో కొనసాగుతున్న వారు వాటిలో ఉండేందుకు తప్పి వేరే జిల్లా స్థాయి పోస్టులలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. జిల్లాలోని పాతపట్నం నియోజకవర్గం నుంచి తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన మామిడి గోవిందరావు దూకుడును ప్రదర్శిస్తున్నారు. ఈ మూడు నెలలోనే ఆయన తన మార్క్ ను సొంతం చేసుకున్నారు. వినూత్న రీతిలో ఆయన ముందుకు సాగుతున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం బదిలీల జీఓను విడుదల చేయగా తెలుగు తమ్ముళ్ళ అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఏకంగా పాతపట్నం ఎమ్మెల్యే ప్రత్యేక చర్చా కార్యక్రమాన్ని నిర్వహించడం హాట్ టాపిక్ గా మారింది. బదిలీల జిఓపై నాయకులు, కార్యకర్తలకి సందేహాలు ఉంటే వాటి నివృత్తి కోసం క్యాంపు కార్యాలయానికి వచ్చి ఎమ్మెల్యేతో నేరుగా చర్చించవచ్చని పిలుపునిచ్చారు. పాతపట్నం నియోజకవర్గ పరిధిలోని ఉన్న గ్రూపులలో ఈ మేరకు శాసనసభ్యుల నియోజకవర్గ కార్యాలయం పేరుతో వర్తమానం అందరికి పంపించారు. ఇది సోషల్ మీడియా గ్రూపులలో హల్ చల్ అవుతుంది. ఉద్యోగుల బదిలీలపై నాయకులకి, కార్యకర్తలకు ఉన్న సందేహాలు ఏంటి ...వారితో ఎమ్మెల్యే చర్చించడం ఏంటని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాలలోను ఎవరిని ఉంచాలని... ఎవరిని సాగనంపాలని అన్న విషయంపై ఎమ్మెల్యే చోటా నేతలతో మాట్లాడేందుకే ఈ తరహా చర్చా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా నిర్వహిస్తామని ఒక వైపు ప్రభుత్వం ప్రకటిస్తూ మార్గదర్శకాలు కూడా జారీ చేయగా క్షేత్ర స్థాయిలోఅందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్న విషయం స్పష్టమవుతుంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అప్పటి సిఎం జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లాలోని పొద్దుటూరులో ఐసిడిఎస్ సిడిపిఓ గా పనిచేస్తున్న విమలారాణి శ్రీకాకుళం జిల్లాలోపాతపట్నంలో ఏర్పాటైన నూతన ప్రోజెక్ట్ కి సిడిపిఓగా డెప్యుటేషన్ పై నియమితులయ్యారు. అప్పట్లో పాతపట్నం ఎమ్మెల్యేగా ఉన్న రెడ్డి శాంతికి పూర్తిగా ఆమె అనుకూలంగా వ్యవహరిస్తూ కూటమి నేతలకి చుక్కలు చూపించినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. విమలా రాణి డిప్యుటేషన్ ను రద్దు చేయాలని, పాతపట్నం ప్రోజెక్ట్ కి రెగ్యులర్ సిడిపిఓను తిరిగి కొనసాగించాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకి పలువురు టీడీపీ నాయకులు కోరారు. అలాగే ఆయన కూడా సంబంధిత అధికారిణి పనితీరుపై ఆరా తీసి బదిలీ చేయాలని భావించినా ఇంతలో ఏమి జరిగిందో ఏమో గాని తిరిగి డెప్యూటేషన్ పై ఉన్న విమలారాణినే కొనసాగించడం పట్ల ఎమ్మెల్యే తీరుపై టీడీపీ నాయకులు పలువురు గుర్రుమంటున్నారు. ప్రస్తుతం బదిలీలలో ఆ శాఖ లేకపోవడంతో ఈ పంచాయితీని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకువెళ్ళేందుకు పార్టీ నాయకులు రెడీ అవుతున్నారు. ఇటువంటి పరిస్థితులు జిల్లాలో అనేక చోట్ల ఉన్నాయి. సామాజిక వర్గాలను అడ్డుపెట్టుకుని గతంలో కీలక స్థానాలలో పనిచేసే కొందరు అధికారులు రాష్ట్రంలో ప్రభుత్వం మారినా ఇప్పుడు అదే సామాజిక వర్గ నేతలను పట్టుకుని కోరుకున్న స్థానాలను సొంతం చేసుకుంటున్నారు. దీనిపై విమర్శలు వెల్లువెత్తుతునే ఉన్నాయి. రాజకీయంగా సిఫార్సులు లేకపోతే కోరుకున్న స్థానాలు దక్కవన్న ఆందోళన ఉద్యోగ వర్గాలలో వ్యక్తమవుతుంది. ఉద్యోగుల బదిలీల వేళ ప్రభుత్వ కార్యాలయాలలో ఇప్పుడు ఇదే చర్చ నడుస్తోంది.

## అక్టోబరు 4 నుంచి బ్రహ్మోత్సవాలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ తిరుమల, ఆగస్టు 21:** తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబర్ 4 నుంచి 12వ తేదీ వరకు నవహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. అక్టోబర్ 3వ తేదీ సాయంత్రం అంకురార్పణతో వేడుకలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు ఉంటాయి.

**వాహన సేవల వివరాలు :**

4 అక్టోబర్ 2024: సాయంత్రం 5:45 నుంచి 6 గంటల వరకు ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహనం.

5 అక్టోబర్ 2024: ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహనం సేవ ఉంటుంది.

6 అక్టోబర్ 2024: ఉదయం 8 గంటలకు సింహ వాహనం, మధ్యాహ్నం 1 గంటకు స్నపనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనంలో శ్రీనివాసుడు ఊరేగనున్నాడు.

7 అక్టోబర్ 2024: ఉదయం 8 గంటలకు కల్పవృక్షం వాహనం, మధ్యాహ్నం 1 గంటకు స్నపనం, రాత్రి 7 గంటలకు సర్వ భూపాల వాహనంపై దర్శనమియ్యనున్నాడు.

8 అక్టోబర్ 2024: ఉదయం 8 గంటలకు మోహినీ అవతారం, సాయంత్రం 6:30 నుంచి రాత్రి 11:30 గంటల వరకు గరుడ వాహన సేవ ఉంటుంది. దీని కోసం తిరుమల దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది.

9 అక్టోబర్ 2024: ఉదయం 8 గంటలకు హనుమంత వాహనం, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ రథం, రాత్రి 7 గంటలకు గజ వాహనంపై అభయం ఇవ్వనున్న శ్రీనివాసుడు.

10 అక్టోబర్ 2024: ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం, రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనం ఉంటుంది.

11 అక్టోబర్ 2024: ఉదయం 7 గంటలకు రథోత్సవం, రాత్రి 7 గంటలకు అశ్వ వాహన సేవ ఉంటుంది.

12 అక్టోబర్ 2024: ఉదయం 6 నుంచి 9 వరకు చక్రస్నానం, రాత్రి 8:30 నుంచి 10:30 వరకు ద్వాజావరోహణంతో వేడుకలు ముగుస్తాయి.

# మగ్గురు పాక్ ఆటగాళ్లకు చోటు.. ఆల్‌టైం ప్రత్యర్థి జట్టును ప్రకటించిన గంభీర్



టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తాను ఆడిన ఆటగాళ్లతో ఆల్–టైమ్ ప్లేయింగ్ 11 జట్టును ప్రకటించాడు. ప్రత్యర్థి ఆటగాళ్లతో కూడిన ఈ జట్టులో ఆసీస్ దిగ్గజాలు రికీ పాంటింగ్, గ్లెన్ మెక్‌గ్రాత్ కు గంభీర్ తన జట్టులో చోటు ఇవ్వలేదు. ఈ భారత మాజీ ఓపెనర్ తన జట్టుకు పేరు పెట్టకపోగా..

కెప్టెన్ గా ఎవరిని ప్రకటించలేదు. గంభీర్ ఎంచుకున్న జట్టులో ఏబీ డివిలియర్స్, బ్రియాన్ లారా, ఇంజమామ్–ఉల్–హక్‌ల రూపంలో ముగ్గురు కెప్టెన్ లు ఉన్నారు. ఆస్ట్రేలియ, పాకిస్థాన్ నుంచి ముగ్గురు ఆటగాళ్లను ఎంచుకున్నాడు. ఓపెనర్లుగా ఆసీస్ అత్యుత్తమ జోడీ డమ్ గిల్‌క్రిస్ట్, మాథ్యూ హెడెన్‌లను ఎంచుకున్నాడు. డివిలియర్స్, లారా, ఇంజమామ్ వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో చోటు దక్కింది. ఆల్ రౌండలుగా ఆండ్రూ సైమండ్స్, రజాక్, ఫ్లింటాఫ్ లను ఎంచుకున్నాడు. వీరిలో పాక్ ఆల్ రౌండర్ రజాక్ ను జట్టులో చేర్చడం ఆశ్చర్యంగా అనిపించింది. పేస్ బౌలర్లుగా షోయబ్ అక్తర్, మోర్నీ మోర్కెల్ లను సెలక్ట్ చేశాడు. ఏకైక స్పిన్నర్ గా ముత్తయ్య మురళీధరన్ ను తీసుకున్నాడు. న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌లకు చెందిన ఆటగాళ్లకు గంభీర్ వరల్డ్ ఎలెవన్‌లో చోటు దక్కలేదు.

**గంభీర్ వరల్డ్ ఎలెవన్:**

ఆడమ్ గిల్‌క్రిస్ట్, మాథ్యూ హెడెన్, ఏబీ డివిలియర్స్, బ్రియాన్ లారా, ఇంజమామ్ ఉల్ హక్, ఆండ్రూ సైమండ్స్, అబ్దుల్ రజాక్, ఆండ్రూ ఫ్లింటాఫ్, ముత్తయ్య మురళీధరన్, షోయబ్ అక్తర్, మోర్నీ మోర్కెల్

# కోహ్లీ ఆడిన ఆ ఇన్నింగ్స్ నేను చూసిన వాటిలో బెస్ట్: షాహీన్ అఫ్రిది



అది 2022 టీ 20 ప్రపంచ కప్ ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్.. 160 పరుగుల లక్ష్య చేధనలో 31 పరుగులకే నాలుగు వికెట్లు.. చివరి 8 బంతుల్లో 28 పరుగులు చేయాలి.. ఈ మ్యాచ్ లో ఇది భారత్ పరిస్థితి. భారత్ ఓడిపోతుందని సగటు భారత అభిమాని ఆశలు వదిలేసుకుంటున్నాడు. కానీ క్రీజ్ లో ఉంది ఛేజింగ్ మాస్టర్ విరాట్ కోహ్లీ. ఏదైనా అద్భుతం జరగకపోదా అని అందరూ ఆశించారు. అనుకున్నట్లుగానే కోహ్లీ భారత్ ను ఈ మ్యాచ్ లో గెలిపించాడు. 8 బంతుల్లో 28 పరుగులు చేయాల్సిన దశలో 19 వ ఓవర్ చివరి రెండు బంతులను సిక్సర్లుగా మలిచి భారత్ విజయంపై ధీమా పెంచాడు. చివరి ఓవర్లో 16 పరుగులు చేయాల్సిన దశలో అనేక నాటకీయ పరిణామాల మధ్య భారత్ ఉత్కంఠ విజయాన్ని అందుకుంది. విరాట్ సంచలన ఇన్నింగ్స్ కు పాకిస్తా పేస్ బౌలర్ షహీన్ అఫ్రిది ఫిదా అయిపోయాడు.కోహ్లీ ఆడిన ఈ ఇన్నింగ్స్ తాను చూసిన ఇన్నింగ్స్ ల్లో బెస్ట్ అని ప్రశంసించాడు. ఇదే మ్యాచ్ లో హరీస్ రవూఫ్ బౌలింగ్ లో కోహ్లీ సిక్సర్ కొట్టిన స్ట్రయిట్ సిక్సర్ నమ్మశక్యంగా లేదని షాహీన్ ఆఫ్రిది స్టార్ స్పోర్ట్స్‌లో పేర్కొన్నాడు. ఈ ఇన్నింగ్స్ కోహ్లీ కెరీర్ లోనే కాదు టీ20 వరల్డ్ కప్ లో బెస్ట్ ఇన్నింగ్స్ ల్లో ఒకటిగా నిలిచింది. 9వ ఓవర్ 5 వ బంతికి కోహ్లీ కొట్టిన సిక్సర్ మ్యాచ్ కే కాదు టోర్నీ మొత్తానికి హైలెట్ గా నిలిచింది. పాక్ పేసర్ హారిస్ రౌఫ్ బౌలింగ్ లో బాడీని బ్యాలన్స్ చేస్తూ లాంగాన్ మీదగా కోహ్లీ కొట్టిన ప్రపంచ క్రికెట్ ను విస్తు గొలిపింది. క్రికెట్ లో ఎన్నో వినూత్నమైన షాట్స్ ఉన్నా ఈ షాట్ ప్రత్యేకం. ఈ షాట్ ను ఐసీసీ "షాట్ ఆఫ్ ది సెంచరీ" గా ప్రకటించింది. ఏకంగా ఐసీసీనే షాట్ ఆఫ్ ది సెంచరీగా ప్రకటించిందంటే ఈ షాట్ ఎంత మందికి నచ్చిందో మనం అర్ధం చేసుకోవచ్చు.

# బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ మాకు యాషెస్‌తో సమానం: ఆస్ట్రేలియా పేసర్



ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే యాషెస్ సిరీస్ కు సుధీర్ఘమైన చరిత్ర ఉంది. 140 ఏళ్ళు దాటినా ఈ సిరీస్‌కు క్రేజ్ మాత్రం తగ్గలేదు. ఏటికేడు.. కొత్త వ్యూహాలు.. సరికొత్త ఆటగాళ్లతో.. ఎక్కడ తగ్గినా.. ఇక్కడ మాత్రం తగ్గేది లేదంటూ ఇరుజట్లు చేసే పోరాటానికి.. అటు ఇంగ్లిష్, ఇటు కంగారూలు ఊగిపోతారు. ఈ సిరీస్ తర్వాత ఆస్ట్రేలియా జట్టు భారత్ తో జరగబోయే బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి ఎక్కువ ఆదరణ ఉంటుంది. అయితే ఆసీస్ పేసర్ మిచెల్ స్టార్క్ మాకు ఈ రెండు సిరీస్ లు సమానమే అంటూ చెప్పుకొచ్చాడు.


భారత్‌తో జరగబోయే బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ మూడు దశాబ్దాల తర్వాత తొలిసారిగా ఐదు టెస్టుల మ్యాచ్‌గా మారడంతో, ఇది తమ జట్టుకు గౌరవప్రదమైన యాషెస్ సిరీస్‌తో సమానంగా ఉంటుందని స్టార్క్ అభిప్రాయపడ్డాడు. స్టార్క్ ఈ సిరీస్ లో ప్రతి మ్యాచ్ గెలవాలని.. భారత్ ను క్లీన్ స్వీప్ చేయాలని భావిస్తున్నట్టు తెలిపాడు. టెస్ట్ ఛాంపియన్ షిప్ లో మొదటి రెండు స్థానంలో ఉన్న భారత్, ఆస్ట్రేలియా జట్లు సిరీస్ ఆడనుండడంతో అభిమానులకు ఈ మ్యాచ్ పైకి ఇస్తుందని స్టార్క్ వైడ్ వరల్డ్ ఆఫ్ స్పోర్ట్స్‌తో అన్నాడు.

1991%–%92 తర్వాత ఇరుజట్ల మధ్య ఐదు టెస్టల సిరీస్‌గా నిర్వహించడం ఇదే తొలిసారి. గతంలో ఎక్కువగా నాలుగు టెస్టల సిరీస్‌గానే నిర్వహించేవారు.సిరీస్ లో భాగంగా తొలి టెస్ట్ నవంబర్ 22న పెర్త్ లో జరుగుతుంది. డిసెంబర్ 6 నుంచి 10 వరకు అడిలైడ్ వేదికగా రెండో టెస్టు డే నైట్ జరుగుతుంది. డిసెంబర్ 14 నుంచి 18 వరకు గబ్బాలో మూడో టెస్ట్.. డిసెంబర్ 26 నుంచి 30 వరకు ఎప్పటిలాగే నాలుగో టెస్ట్ బాక్సింగ్ డే రోజున ప్రారంభమవుతుంది.మెల్బోర్న్ లో ఈ టెస్ట్ జరుగుతుంది. చివరిదైన ఐదో టెస్ట్ జనవరి 3 నుంచి 7 వరకు సిడ్నీ వేదికగా జరుగుతుంది.

## రుహానీ శర్మ దుస్తులు ఒక సంపూర్ణ షోస్టాపర్



# పుష్ప 2, ఓజీ ల కంటే 'దేవర' కే ఎక్కువ...!




బాలీవుడ్ సినిమాలు ఒక వైపు వరుసగా బాక్సాఫీస్ వద్ద బొక్క బోర్లా పడుతూ ఉంటే మరో వైపు టాలీవుడ్ సినిమాలు మాత్రం పాన్ ఇండియా స్థాయిలో రికార్డ్ స్థాయి వసూళ్లు నమోదు చేస్తూ ఉన్నాయి. ఈ ఏడాది కూడా పలు తెలుగు సినిమాలు పాన్ ఇండియా బాక్సాఫీస్ ను షేక్ చేసేందుకు రెడీ అవుతున్నాయి. బాలీవుడ్ సినిమాల కంటే కూడా ఎక్కువ క్రేజ్ కలిగిన కొన్ని తెలుగు సినిమాలు ఉన్నాయి. వాటిల్లో దేవర మరియు పుష్ప 2 లు ముందు ఉంటాయి. ఆ తర్వాత జై హనుమాన్, ఓజీ సినిమాలు ఉన్నాయి. తాజాగా %ూా=హీూా॰% అనే మీడియా సంస్థ ఇచ్చిన సర్వే రిపోర్ట్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

సోషల్ మీడియాలో జరిగే చర్చ ఆధారంగా %ూా=హీూా॰% మీడియా సంస్థ సినిమాలకు సంబంధించిన మరియు హీరో హీరోయిన్స్ కి సంబంధించిన సర్వే ను నిర్వహించడం జరుగుతుంది. తాజాగా ఈ మీడియా సంస్థ తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల జాబితా పై సర్వే చేయడం జరిగింది. ఆ సర్వే లో అత్యధికులు దేవర సినిమా కోసం ఎదురు చూస్తున్నట్లుగా తమ ఎంపికను తెలియజేశారు. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా తర్వాత ఎన్టీఆర్ చేస్తున్న సినిమా అవ్వడంతో దేవర పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. ఎన్టీఆర్ కి జోడీగా జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించడం వల్ల కూడా దేవర సినిమా పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా ఈ సినిమా ను దర్శకుడు కొరటాల శివ రూపొందిస్తున్నాడు. అక్టోబర్ లో విడుదల అవ్వబోతున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు వచ్చే నెల నుంచి షురూ చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ సభ్యులు తెలియజేశారు. %ూా=హీూా॰% మీడియా సంస్థ చేసిన సర్వేలో మొదటి స్థానంను దేవర సొంతం చేసుకోగా, తదుపరి స్థానంలో పుష్ప 2 నిలిచింది.అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పుష్ప 2 సినిమా పై పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదల అవ్వాల్సిన పుష్ప 2 సినిమా షూటింగ్ ఆలస్యం వల్ల వాయిదా పడ్డ విషయం తెల్సిందే. పుష్ప 1 భారీ విజయం నేపథ్యంలో పుష్ప 2 పై అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. ఇక పవన్ కళ్యాణ్ హీరోగా సాహెూ సుజీత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఓజీ సినిమా పై కూడా అంచనాలు భారీగా ఉండటంతో మూడో స్థానంలో నిలిచింది. ఓజీ సినిమా షూటింగ్ లో పవన్ త్వరలో జాయిన్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ మూడు సినిమాలు కూడా తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల జాబితాలో ముందు వరుసలో ఉన్నాయి.

## ఈ చిక్ ఎన్‌సెంబుల్ లో చైత్ర జె ఆచార్ స్టన్స్



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com